TS 24 0026809

# నేటి ప్రభాతదర్శిని

మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం
ఎడిటర్ : కనుకుల అనంతరెడ్డి
జాతీయ తెలుగు దినపత్రిక
www.netiprabhatadarshini.in 94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 151 | సోమవారం, జూన్ 22, 2026 | పేజీలు : 02 | వెల రూ. 1.00/-

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

నేటి ప్రభాతదర్శిని దినపత్రికలో...

నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 94932 72754



## యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది

### పి.నీరజ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**నేటి ప్రభాతదర్శిని రాజన్న సిరిసిల్ల జూన్ 21 :**

యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరమని, యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి. పి.నీరజ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు ప్రాంగణంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరిగి, ఆరోగ్యవంతమైన జీవన విధానం అలవడుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అందరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని యోగా శిక్షకులు శ్రీ.ఆడెపు రవీందర్ చెప్పిన యోగా ఆసనాలు, ప్రాణాయామాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి శ్రీమతి.బి.పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల – కమ్ – ఖీూజ: కార్యదర్శి, ఋూూా శ్రీ.పి.లక్ష్మణాచారి, జూనియర్ సివిల్ జడ్జి కుమారి మేఘన, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ.ఆవునూరి రమాకాంతరావు, ఇతర న్యాయవాదులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు





**నేటి ప్రభాత దర్శిని: హైదరాబాద్ జూన్ 21**

జవహార్ నగర్ అంబేద్కర్ నగర్ లోని ఫ్లవర్ గార్డెన్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను హఠ యోగ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శంకరాచారి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తరాఖండ్, రిషికేష్ లో గల రుద్ర యోగ్ పీట్ లో హఠ యోగ, అష్టాంగ యోగ విద్యలో శిక్షణ పొందిన ప్రముఖ యోగ గురువు శంకరాచారి ఆధ్వర్యంలో పిల్లలు పెద్దలు రాజకీయ ప్రముఖులు చక్కటి ఆసనాలు, సూర్య నమస్కారాలు చేసి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు శంకరాచారి చేసిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ శరవేగంగా మారుతున్న ఈ కాలంలో పిల్లల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరు యోగ సాధన చేయాలని సూచించారు. యోగ విద్యను అందరికీ అందించాలనే సంకల్పం ఎంతో గొప్పదని కొనియాడారు. హఠ యోగ ఆశ్రమానికి భవిష్యత్తులో ప్రభుత్వం నుండి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయింప చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జవహనగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి సదానందం, జవహార్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, జవహర్ నగర్ ఎస్ హెచ్ ఓ సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, బిజెపి పార్టీ అధ్యక్షులు కమల్ చారి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాషవోని కొండల ముదిరాజ్, బి ఎస్ పి పార్టీ అధ్యక్షులు బిర్రు యాకస్వామి, మాజీ కార్పొరేటర్ కుతాడి సాయి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్లి శ్రీను, మహనీయుల కమిటీ అధ్యక్షులు మండల సురేందర్, దమ్మాయిగూడ మాజీ సర్పంచ్ పాండాల అనురాధ యాదగిరి గౌడ్, దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పా రామారావు, హటయోగ ఆశ్రమ ఉపాధ్యక్షులు నర్సింహా యాదవ్, బాషపల్లి రమేష్ చారి, ప్రధాన కార్యదర్శి పద్మారావు, కార్యదర్శి నాగపురి మహేష్, కోశాధికారి నీల ప్రసాద్, మార్గం సంతోష్, కార్యవర్గ సభ్యులు మారోజు రమేష్ బాబు చారి, గౌతమి, సలహాదారులు బింగి సతీష్ గౌడ్, బూడిద వెంకటేష్, హరీష్ రెడ్డి, నేమి చంద్, నాగపురి రమేష్, నీల కిషోర్, సమ్మిరెడ్డి, తూటి శ్రీనివాస్, వీరాచారి, ఝాన్సీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ ప్రిన్సిపల్ అరుణ్ కుమార్ యాదవ్, స్కూలు విద్యార్థుల తోపాటు వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు






**నేటి ప్రభాత దర్శిని: హైదరాబాద్ జూన్ 21**

జవహార్ నగర్ అంబేద్కర్ నగర్ లోని ఫ్లవర్ గార్డెన్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను హఠ యోగ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శంకరాచారి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తరాఖండ్, రిషికేష్ లో గల రుద్ర యోగ్ పీట్ లో హఠ యోగ, అష్టాంగ యోగ విద్యలో శిక్షణ పొందిన ప్రముఖ యోగ గురువు శంకరాచారి ఆధ్వర్యంలో పిల్లలు పెద్దలు రాజకీయ ప్రముఖులు చక్కటి ఆసనాలు, సూర్య నమస్కారాలు చేసి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు శంకరాచారి చేసిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ శరవేగంగా మారుతున్న ఈ కాలంలో పిల్లల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరు యోగ సాధన చేయాలని సూచించారు. యోగ విద్యను అందరికీ అందించాలనే సంకల్పం ఎంతో గొప్పదని కొనియాడారు. హఠ యోగ ఆశ్రమానికి భవిష్యత్తులో ప్రభుత్వం నుండి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయింప చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జవహనగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి సదానందం, జవహార్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, జవహర్ నగర్ ఎస్ హెచ్ ఓ సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, బిజెపి పార్టీ అధ్యక్షులు కమల్ చారి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాషవోని కొండల ముదిరాజ్, బి ఎస్ పి పార్టీ అధ్యక్షులు బిర్రు యాకస్వామి, మాజీ కార్పొరేటర్ కుతాడి సాయి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్లి శ్రీను, మహనీయుల కమిటీ అధ్యక్షులు మండల సురేందర్, దమ్మాయిగూడ మాజీ సర్పంచ్ పాండాల అనురాధ యాదగిరి గౌడ్, దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పా రామారావు, హటయోగ ఆశ్రమ ఉపాధ్యక్షులు నర్సింహా యాదవ్, బాషపల్లి రమేష్ చారి, ప్రధాన కార్యదర్శి పద్మారావు, కార్యదర్శి నాగపురి మహేష్, కోశాధికారి నీల ప్రసాద్, మార్గం సంతోష్, కార్యవర్గ సభ్యులు మారోజు రమేష్ బాబు చారి, గౌతమి, సలహాదారులు బింగి సతీష్ గౌడ్, బూడిద వెంకటేష్, హరీష్ రెడ్డి, నేమి చంద్, నాగపురి రమేష్, నీల కిషోర్, సమ్మిరెడ్డి, తూటి శ్రీనివాస్, వీరాచారి, ఝాన్సీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ ప్రిన్సిపల్ అరుణ్ కుమార్ యాదవ్, స్కూలు విద్యార్థుల తోపాటు వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## యోగా తో....శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత



### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**నేటి ప్రభాతదర్శిని జనగామ జూన్ 21 :**

ఈ రోజు అంతర్జాతీయ యోగా దినోవత్సవం సందర్భంగా నెహ్రూ పార్క్ నుండి కలెక్టరేట్ వరకు జరిగిన ర్యాలి ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా...భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వమని, ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ర్యాలీ అనంతరం సామూహిక యోగా కార్యక్రమం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. మల్లిఖార్జున్ రావు అద్వర్యం లో కలెక్టరేట్ ప్రాంగణం లో యోగా ఆసనాలు వెయ్యడం జరిగింది. యోగా శిక్షకుల ఆధ్వర్యంలో వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యాన కార్యక్రమాలు నిర్వహించగా, వందలాది మంది ప్రజలు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి యోగా ద్వారా రక్తపోటు, మధుమేహం, ఊబకాయం, గుండె జబ్బులు మరియు ఇతర జీవనశైలి వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఒక శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. డా. మమత జిల్లా ఆయుష్ కోఆర్డినేటర్, యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ, యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందిస్తుందని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రజా పతినిధులు , డీసీపీ జిల్లా బి.సి వెల్ఫేర్ అధికారి,జిల్లా జిల్లా యువజన స్పోర్ట్స్ అధికారి, జిల్లా లేబర్ అధికారి, డిప్యూటి వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. అశోక్, డా. వాని, మున్సిపల్ కమిషనర్, వైద్య మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది, పట్టణ ప్రముఖులు, నర్సింగ్ కాలేజి విద్యార్థులు , వాకర్స్ అసోసియేషన్ పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ





**నేటి ప్రభాతదర్శిని సిరిసిల్ల, జూన్ 21:**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్లలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. Yoga for Healthy Ageing (ఆరోగ్యకర వృద్ధాప్యం కోసం యోగా)" అనే అంశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డా. ఎస్. ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థి కార్యకలాపాల ఇన్‌ఛార్జ్ అధికారి (ా×ూూ), ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ఎస్. ఉపేందర్, అసోసియేట్ డీన్, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక మరియు భావోద్వేగ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు.దయోగ శిక్షకులు, శ్రీ అశోక్ పాల్గొన్న వారికి వివిధ యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన విధానాలు మరియు కామన్ యోగా ప్రోటోకాల్‌ను నిర్వహించారు. సూర్య నమస్కారాలు, శ్వాస వ్యాయామాలు, విశ్రాంతి సాధనలు తదితర యోగా ప్రక్రియలను అభ్యసింపజేశారు. యోగా ద్వారా ఒత్తిడి తగ్గడంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రత, సమగ్ర ఆరోగ్యం మెరుగుపడుతాయని వివరించారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవడానికి యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన యోగా శిక్షకులు శ్రీ అశోక్, అసోసియేట్ డీన్ డా. ఎస్. ఉపేందర్, ా×ూూ, ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కార్యక్రమం ముగిసింది.

# 1897 రోజులుగా పేదలకు అన్నార్థులకు అన్నదానం

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**అన్నపూర్ణే! సదాపూర్ణే! శంకర ప్రాణ వల్లభే! జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాం దేహీచ పార్వతి**

**నేటి ప్రభాతదర్శిని వేములవాడ జూన్ 21 :**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1897 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురు వారం రోజున లక్ష్మీ గణపతి రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగిందని నేటి అన్నదాత లుగా పుట్టినరోజు సందర్భంగాకోయల్కర్ సురేష్ కరుణ దంపతులు శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు శిరీష సాయిచంద్ర దంపతులు శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని, పుట్టిన, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 92469 39388 కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ మఠం శివకుమార్ పాల్గొన్నారు





# జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంతం





**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..**

**పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

**నేటి ప్రభాతదర్శిని కరీంనగర్ జూన్ 21:**

జిల్లాలో నిర్వహించిన నీట్ (NEET-UG)--2026 పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు.దపరీక్ష నిర్వహణను ఆదివారం కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సంయుక్తంగా పర్యవేక్షించారు. జిల్లాలోని కరీంనగర్ లోని ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, కేంద్రీయ విద్యాలయంలో పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థుల ప్రవేశం, ద్విస్థాయి భద్రతా తనిఖీలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, బయోమెట్రిక్ ధృవీకరణ, తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. పరీక్ష సజావుగా జరిగేలా పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయగా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేశాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహణలో భాగస్వాములైన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల నీట్ పరీక్ష విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. పరీక్ష సజావుగా సాగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని చెప్పారు. పరీక్ష ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, పరీక్ష పారదర్శక నిర్వహణకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టామని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాసేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని మొత్తం ఏడు పరీక్షా కేంద్రాల్లో 3,001 మంది అభ్యర్థులకు గాను 2,661 మంది హాజరుకాగా, 340 మంది గైర్హాజరయ్యారు. కరీంనగర్ మహిళా డిగ్రీ కళాశాల -- 744 మందికి గాను 662 మంది హాజరు, 82 మంది గైర్హాజరు. ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల -- 720 మందికి గాను 651 మంది హాజరు, 69 మంది గైర్హాజరు అలుగునూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ -- 408 మందికి గాను 359 మంది హాజరు, 49 మంది గైర్హాజరు. కేంద్రీయ విద్యాలయం -- 361 మందికి గాను 316 మంది హాజరు, 45 మంది గైర్హాజరు. ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల -- 312 మందికి గాను 278 మంది హాజరు, 34 మంది గైర్హాజరు. మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర కళాశాల -- 288 మందికి గాను 251 మంది హాజరు, 37 మంది గైర్హాజరు. టీజీఎస్‌డబ్ల్యూఆర్ బాలికల జూనియర్ కళాశాల, చింతకుంట -- 168 మందికి గాను 144 మంది హాజరు, 24 మంది గైర్హాజరు. పరీక్ష నిర్వహణలో జిల్లా విద్యాశాఖ అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి అందించిన ఆధ్యాత్మిక సంపదలో యోగా ప్రధానమైనది- అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

**అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్**

**నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి నిజామాబాద్ జూన్ 21:**

భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప ఆధ్యాత్మిక సంపదలో యోగా యొక్క స్థానము అత్యంత గొప్పదని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు, ఆదివారం రోజు నిజామాబాద్ నగరంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగాతో కేవలం ఆరోగ్య ప్రయోజనాలు కాకుండా మనిషి వ్యక్తిత్వం ఆలోచన విధానం సమాజం ప్రకృతి మధ్య ఉన్న అనుబంధాన్ని కూడా యోగ బలపరుస్తుందని అర్బన్ ఎమ్మెల్యే తెలిపారు, అదేవిధంగా ఈ యొక్క ఆధునిక కాలంలో చాలామంది యోగా అంటే కేవలము ఆసనాలు వేయడం బరువు తగ్గడం ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మాత్రమే అని భావిస్తున్నారని, కానీ మనిషి శరీరము మనసు ఆత్మ మధ్య సమన్వయాన్ని సాధించడమే యోగ అసలు లక్ష్యమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ పేర్కొన్నారు. ఇంకా ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ మాట్లాడుతూ మనిషి సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించినప్పటికీ తాను అన్ని విధాల మానసిక ప్రశాంతతను కోల్పోతున్నాడని మనిషిలో ఒత్తిడి ఆందోళన నానాటికి పెరుగుతున్నాయని అన్నారు ఇలాంటి పరిస్థితుల్లో యోగా ఒక ఔషధంలా పనిచేస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ వివరించారు, ఇంకా ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ యోగాను విశ్వవ్యాప్తం చేశారని, మరియు ఐక్యరాజ్యసమితి వేదికపై 2014 సెప్టెంబర్ 27న యోగాను అంతర్జాతీయ దినోత్సవం గా ప్రకటించాలని నరేంద్ర మోడీ ప్రతిపాదించాలని అర్బన్ ఎమ్మెల్యే గుర్తు చేశారు, అదేవిధంగా డిసెంబర్ 11న 177 దేశాల మద్దతుతో జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించడం జరిగిందని యోగాకు కులం మతం ప్రాంతం అనే భేదాలు లేవని ప్రతి మనిషి ఆరోగ్యము శాంతి కోసం రూపొందించిన జీవన విధానం అని అర్బన్ ఎమ్మెల్యే ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు, ఇంకా ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. కాగా ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన యోగ విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన యోగ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఆయుష్ శాఖ ముఖ్య అధికారి డాక్టర్ గంగదాసు మరియు మేరా యువభారత్ సమన్వయకర్త రమేష్ డి వై ఎస్ ఓ పవన్ కుమార్ యోగా గురువులు ప్రభాకర్ సిద్ధిరాములు రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు, అదేవిధంగా నిజాంబాద్ నగరంలోని ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో కూడా అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కూడా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు, ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రోజు కొన్ని నిమిషాల యోగ అనేది జీవితానికి ఎన్నో సంవత్సరాల ఆరోగ్యాన్ని ఇస్తుందని అన్నారు యోగా కేవలము వ్యాయామం కాదని యోగా అనేది జీవితం ఎలా గడపాలో నేర్పే విజ్ఞానం అని అర్బన్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా ఆర్య సమాజ్ ప్రాంగణంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ తో పాటు ఆర్య సమాజ్ అధ్యక్షులు మహంకాళి విజయ్ ఉపాధ్యక్షులు రాజులు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ప్రసన్న స్థానిక బిజెపి కార్పొరేటర్ జ్యోతి మురళి బిజెపి సీనియర్ నాయకులు ఇల్లందుల ప్రభాకర్ కృష్ణ మారావార్ శ్రీనివాస్ తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ భవిష్యత్ తరాలకు స్ఫూర్తి: మాసం రత్నాకర్ పటేల్

**నేటి ప్రభాతదర్శిని, రాజన్న సిరిసిల్ల, జూన్ 21:**



దివంగత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 15వ వర్ధంతి సభను సిరిసిల్ల కేంద్రంలోని నేతాజీ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ఉపాధ్యాయ, అధ్యాపకుల వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మాసం రత్నాకర్ పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి, మార్గదర్శనం భవిష్యత్ తరాలకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో 1952 నాన్ ముల్కీ ఉద్యమం నుంచి 1969 విద్యార్థి ఉద్యమం వరకు జయశంకర్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అక్కంపేటలో 1934 ఆగస్టు 6న జన్మించిన జయశంకర్, బాల్యం నుంచే ఉద్యమ స్ఫూర్తిని అలవర్చుకుని తెలంగాణ జాతిపితగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారని తెలిపారు. 1990 నుంచి 1996 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా, హైదరాబాద్ కేంద్రీయ ఆంగ్ల భాష సంస్థ రిజిస్ట్రార్‌గా, కాకతీయ సికేఎం కళాశాల ప్రధానాచార్యుడిగా విశిష్ట సేవలు అందించారని చెప్పారు. తెలంగాణ ఉపాధ్యాయ, అధ్యాపకుల వేదిక సిద్ధాంతకర్తగా కూడా ఆయన అమూల్యమైన సేవలు అందించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో జయశంకర్ ఆశయ సాధన కోసం తెలంగాణ ఉపాధ్యాయ, అధ్యాపకుల వేదిక కృషి కొనసాగిస్తుందని మాసం రత్నాకర్ పటేల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కనపర్తి జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి రాజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం నరహరి, జిల్లా నాయకులు కొండ శేఖర్, మహిళా నాయకులు అఖిల, సంధ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.